**ఇంటర్‌నెట్‌లో 'ఇంద్రప్రభ'**

www.indraprabha.com

వెబ్‌సైట్ ద్వారా చూడవచ్చు. ఆన్‌లైన్ ద్వారా ప్రకటనలను ఇచ్చేందుకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ 73864 93385

email :indraprabhaknr@gmail.com

నవతరం తెలుగు దినపత్రిక

# ఇంద్రప్రభ

నిజం మా ఆయుధం



**విలేకరులు కావలెను**

ఇంద్రప్రభ దినపత్రిక తెలుగు రాష్ట్రాలల్లో, జిల్లాల్లో, మండలాల వారిగా, విలేకరులు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు, తెలుగు భాషా పరిజ్ఞానం కల్గి ఉండి, సామాజిక పరిసర ప్రాంతాలపై అవగాహన కల్గి ఉండి వాక్‌చాతుర్యం గల అభ్యర్థులకు విలేకరులుగా పనిచేయుటకు అవకాశం కల్పిస్తున్నాం

ఎడిటర్: బోనాల తిరుమల్ 73864 93385



: Published at karimnagar, Circulated in: Telangana — మంగళవారం 26-05-2026 సంపుటి : 15, సంచిక :331 — పేజీలు. 8, వెల రూ. 3


## ఇళ్ల స్థలం ఉన్న పేదలకు భారీ గుడ్‌న్యూస్..

# రూ.5 లక్షల సాయం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా సొంతంగా ఇళ్ల స్థలాలు ఉన్నా, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇల్లు నిర్మించుకోలేని పేద కుటుంబాలకు ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించాలని కేబినెట్ నిర్ణయించింది. గోదావరి పుష్కరాల కోసం రూ.1000 కోట్ల కేటాయింపు2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ కార్యక్రమాల నిర్వహణ, అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ.1000 కోట్లను కేటాయించాలని మంత్రివర్గం ఆమోదించింది. ఇందులో తొలి విడతగా రూ.300 కోట్లను వెంటనే విడుదల చేయాలని నిర్ణయించింది. ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతకు గ్రీన్ సిగ్నల్‌రాష్ట్రంలో నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతపై కూడా కేబినెట్ చర్చించింది. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన పూరిగుడిసెల కుటుంబాలకు దశలవారీగా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు కూడా త్వరలో నిధులు విడుదల చేయనున్నారు. ప్రతి నియోజకవర్గానికి 2 వేల ఇళ్లు ఈ నెలాఖరు నుంచి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అధికారిక ప్రక్రియ ప్రారంభం కానుంది. జూన్ 1న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రెండో విడతలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను అర్హులైన పేదలకు ప్రభుత్వం అందించనుంది.

## రెండు నెలలు గడుస్తున్నా, వడ్ల కొనుగోలు పూర్తి చేయకపోవడంతో.....

## ప్రధాన రహదారి పై రైతుల ధర్నా



రాజన్నసిరిసిల్ల జిల్లా, మే 25,ఇంద్రప్రభ : తంగళ్ళపల్లి మండలం, సారంపల్లి గ్రామంలో... సిద్ధిపేట--హైదరాబాద్ ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి ధర్నాకు దిగారు.రెండు నెలలు గడుస్తున్నా,వడ్ల కొనుగోలు పూర్తి చేయకపోవడంతో... రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.కొనుగోలు కేంద్రాల్లో వడ్లు పేరుకుపోవడంతో ఆందోళన చెందిన రైతులు... రోడ్డెక్కి తమ నిరసనను తెలియజేశారు.రైతుల ధర్నాతో సిద్ధిపేట--హైదరాబాద్ ప్రధాన రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి.దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, వడ్ల కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## దశాబ్ది సంపద వనాలు పథకంలో కొండాపూర్ గ్రామంలో నిధుల దుర్వినియోగం - విచారణ రికవరీ చర్యలకు డిమాండ్

### ప్రజావాణి కలెక్టర్ గారి కార్యాలయంలో వినతిపత్రం

### కొండాపూర్ గ్రామ వికాస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో



ఇంద్రప్రభ న్యూస్ మే 25 జగిత్యాల / మేడిపల్లి : భారతీయ కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నాయకులు మాట్లాడుతూ కొండాపూర్ గ్రామ వికాస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజావాణి కలెక్టర్ గారి కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.లిదశాబ్ది సంపద వనాలు (ఖుంఫ్తుఎంఅ ాఖుఎజాఖుఋ ఋఋశ్రీబ)లి పథకం కింద మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ాాఞా ఎస్ఆర్ఎస్పి కాలువ ప్రక్కన రెండు చోట్ల సంపద వనాల ప్లాంటేషన్ చేయడానికి నిధులు మంజూరు చేశారు. ఒక్కొక్క స్థలంలో 423 చెట్ల చొప్పున రెండు చోట్లా మొత్తం లి846 చెట్లులి నాటినట్లు రికార్డుల్లో చూపించారు.వాస్తవం ఏమిటంటే:- రెండు చోట్ల కలిపి సుమారు లి100 చెట్లులి మాత్రమే ఉన్నాయి. వాటిలో కూడా కొన్ని ఎండిపోయే స్థితిలోనే ఉన్నాయి. మిగిలిన చెట్లు నీటి వసతి లేకపోవడం, సరైన సంరక్షణ లేకపోవడం వల్ల ఎండిపోయాయి.- 2025లో మళ్లీ లిలక్ష రూపాయలులి ఖర్చు చేసి రీప్లేస్‌మెంట్ మొక్కలు నాటినట్లు బిల్లులు చూపించారు. కానీ ఆ మొక్కలు ఎక్కడా నాటలేదు.ఇంతకీ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీలో ఏ పనికైనా పాలక మండలి తీర్మానం తప్పనిసరి. కానీ ఈ పనికి లిఎలాంటి తీర్మానం లేకుండానేలి అమలు చేశారు. ఇది స్పష్టంగా నిధుల దుర్వినియోగం చేయడానికి చేసిన పని అని మా అనుమానం.నీటి వసతి లేకుండా మొక్కలు ఎలా పెరుగుతాయనేది స్పష్టంగా అర్థం కావడం లేదు. ఈ అన్ని ఆరోపణలకు సంబంధించిన లిఫొటోలు, డాక్యుమెంట్లులి మా వద్ద ఉన్నాయి. మా డిమాండ్లు:- ఈ విషయంలో లితక్షణం స్థలం పరిశీలనలి చేసి, పూర్తి విచారణ జరపాలి.- దుర్వినియోగం చేసిన నిధులను సంబంధిత బాధ్యుల నుండి లిరికవరీలి చేయాలి.- గ్రామ పంచాయతీ పాలక వర్గం మరియు సంబంధిత అధికారులపై లిచట్టపరమైన చర్యలులి తీసుకోవాలి.దశాబ్ది సంపద వనాలు పథకం ద్వారా గ్రామాల్లో ఉపాధి, ఆర్థిక స్వాలంబన, పర్యావరణం అనే మూడు లక్ష్యాలను సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తెచ్చిన పథకాన్ని అవినీతి అధికారులు, స్థానిక పాలకులు సొంత ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేశారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ గారు తక్షణం స్పందించి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలి.ఈకార్యక్రమంలో భారతీయ కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ సెక్రెటరీ చెరుకూరి రాజేశం, గ్రామ వికాస ఐక్యవేదిక కొండాపురం సెక్రెటరీ ఎదులాపురం దుబ్బరాజం, గ్రామ వికాస్ ఐక్యవేదిక అధ్యక్షులు పిట్టల నారాయణ,మాజీ జిల్లా సిపిఐ కార్యదర్శి ఎద్దండి భూమయ్య , సిపిఐ మాజీ గ్రామ శాఖ కార్యదర్శి రాంపెల్లి రవి, పారకొండ గంగాధర సీపీఐ కార్యవర్గ సభ్యులు, పారకొండ వెంకటేష్, మరిపెల్లీ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### న్యాయవాది ఉమా మహేష్



ఇంద్ర ప్రభ రాయికల్ మే25 హైదరాబాద్ లో మాసబ్ ట్యాంక్ పరిధిలో న్యాయవాది ఖాజా మొహిజొద్దీన్ ను కారుతో ఢీకొట్టి చంపిన ఘటనపై బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి, న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ...న్యాయవాది కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి కోరారు. న్యాయవాది హత్య ఘటన పై సమగ్ర విచారణ జరపాలని, దోషులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో న్యాయవాదులు రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతారని తెలిపారు. నిత్యం ఏదో ఒక చోట న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదులపై దాడులు జరుగకుండా కఠిన చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురావాలని అన్నారు.

## చందుర్తి మండలం రైతులకు సూచన....

### ఏ ఈ ఓ యోగేశ్వర్...




చందుర్తి, మే 25, ఇంద్రప్రభ : రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లో ని అనంతపల్లి,రామన్నపేట, చందుర్తి గ్రామాల రైతులకు వర్ష కాలం పంట గా సన్న రకాల వడ్లను సాగు చేయాలనీ ఏ ఈ ఓ యోగేశ్వర్ ఒక ప్రకటన లో తెలిపారు.
అలాగే ఈ 8 రకాల సన్న వడ్లు పండించండి తెలంగాణా ప్రభుత్వం ఇచ్చే 500 బోనస్ పొందండి అని తెలిపారు.

## ఘనంగా టీయూడబ్ల్యూజే హెచ్-143 వేములవాడ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

### జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను: :అధ్యక్షులు కొలిపాక నర్సయ్య




రాజన్నసిరిసిల్ల జిల్లా మే 25,ఇంద్రప్రభ : వేములవాడ పట్టణం, మున్నూరు కాపు కళ్యాణ మండపంలో.... ఆదివారం రోజున టీయూడబ్ల్యూజే హెచ్-143 వేములవాడ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై, నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ,వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం భాస్కర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులను సంఘ సభ్యులు గజమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం అధ్యక్షుడు కొలిపాక నరసయ్య మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి, అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ బలోపేతం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పని చేస్తానని తెలిపారు. సంఘ అభివృద్ధికి ప్రతి సభ్యుడు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా మరియు అధ్యక్షులు కొలిపాక నరసయ్య ఆధ్వర్యంలో... నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాశం భాస్కర్ రెడ్డి, గౌరవ సభ్యులుగా కొత్వాల్ శ్రీనివాస్, జితేందర్ రావు, కట్టెకోల రాంప్రసాద్, నేరెళ్ల కరుణాకర్, ఉపాధ్యక్షులుగా దేవరాజ్, అబ్దుల్ జబ్బార్, విష్ణు, క్యాషియర్‌గా పంపరి నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా ఫహద్ పాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జింక శ్రీధర్, చౌటిపల్లి వెంకటేష్, ప్రచార కార్యదర్శులుగా డెబ్బేటి ప్రవీణ్, శ్రీ రామోజు వేణుగోపాలచారీ, కార్యవర్గ సభ్యులుగా షబ్బీర్, గంగాధర్, బూర్ల ప్రదీప్, సంటి రాజేందర్, పండుగ స్వామి, ఆసిమ్, లక్ష్మీనారాయణ, నవీన్, పి. వేణు, రాము లను నియమించారు. ఆ తరువాత నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. తమకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా, నూతన అధ్యక్షుడు నర్సయ్యలకు నూతన కార్యవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తూ... జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పని చేస్తామని చెప్పారు.



## రైతుల కోసం రంగంలోకి దిగిన ఎమ్మెల్యే

### ధాన్యం తరలింపుకు స్వయంగా లారీలను సమకూర్చిన ఎమ్మెల్యే




గంగాధర, మే 24 (ఇంద్ర ప్రభ ) : రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరోసారి ప్రత్యక్షంగా రంగంలోకి దిగారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత కారణంగా మిల్లులకు ధాన్యం తరలింపులో జాప్యం జరుగుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే స్వయంగా చర్యలు చేపట్టారు. ఆదివారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తా సమీపంలోని కరీంనగర్--జగిత్యాల జాతీయ రహదారిపై వెళ్లుతున్న లారీలను మంగపేట చెక్‌పోస్ట్ వద్ద ఆపి, కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలింపుకు సహకరించాలని లారీ యజమానులను ఎమ్మెల్యే కోరారు. రైతుల సమస్యలను వివరించి, తక్షణమే లారీలను కొనుగోలు కేంద్రాలకు పంపించేలా చర్చించారు.ఇంతటితో ఆగకుండా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వయంగా లారీలో కూర్చొని కొనుగోలు కేంద్రాలకు వెళ్లి లారీల లోడింగ్ చేయించిన అనంతరం మిల్లుల వద్ద వెంటనే అన్‌లోడ్ అయ్యేలా తాను చర్యలు తీసుకుంటానని రైతులకు హామీ ఇచ్చారు. రైతులు ఇబ్బంది పడకుండా ప్రతి దశలో అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నామని తెలిపారు.రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఎమ్మెల్యే నిత్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ ధాన్యం కొనుగోలు, తూకం, రవాణా తదితర అంశాలపై పర్యవేక్షణ కొనసాగిస్తూ రైతుల సమస్యలు ఎక్కడ ఉన్నా వెంటనే పరిష్కరించేలా అధికారులకు సూచనలు ఇస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ధాన్యం తరలింపులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి స్వయంగా లారీలను సమకూర్చడం అభినందనీయమని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో భవన నిర్మాణ కూలి మృతి

## ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి



జన్నారం మే 25 ఇంద్రప్రభ.వివరాల్లోకి వెళితే జన్నారం గ్రామానికి చెందిన యాట ఇందయ్య(60) అనే భవన నిర్మాణ కూలీ వడదెబ్బ తగిలి మృతి చెందాడు. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం జన్నారం గ్రామానికి చెందిన ఇందయ్య గత రెండు రోజుల క్రితం భవన నిర్మాణ పనులు చేస్తుండగా వడదెబ్బ తగిలి స్పృహ కోల్పోయాడని వెంటనే జన్నారంలోని హాస్పిటల్ కు తరలించగా ప్రథమ చికిత్సచేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం జగిత్యాల హాస్పిటల్ కు తరలించారని అక్కడ చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. ఇందయ్యకు భార్య దుబ్బరాలతో పాటు గంగాధర్, జగన్ ఇద్దరు కుమారులు ఉన్నారని వీరికి వివాహమైంది అని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఇందయ్య రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి ఇందయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు మృతుడు ఇందయ్య కుటుంబాన్ని పరామర్శించిన జన్నారం సర్పంచ్ అజ్మీర కళావతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందు నాయక్ ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు

## గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం..

వేములవాడ, మే 25, ఇంద్రప్రభ : వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్ స్టాండ్ సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. మృతురాలి వయస్సు సుమారు 25 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండవచ్చని అంచనా. ప్రాథమిక విచారణలో ఎండ తీవ్రత (ాబఅ ళ్తీశీఎవ) కారణంగా మృతి చెందిన అవకాశం ఉన్నట్లు భావిస్తున్నాము.మృతురాలు గూర్చి ఎవరైనా సమాచారం తెలిసిన వారు వెంటనే వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించగలరు. మృతురాలి వివరాలు, ఫోటోలు సంబంధిత పోలీస్ స్టేషన్‌లకు మరియు మీడియాకు పంపించబడినవి. సంప్రదించవలసిన వారు:ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్,వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్-8712656413



